సాక్షి గుంటూరు

బుధవారం । 12 । ఏప్రిల్ । 2023



చెన్నకేశవుడికి సూర్యకిరణ స్పర్శ

జంపని(వేమూరు): జంపని గ్రామంలోగల చెన్న కేశవ స్వామి వారి మూల విరాట్టుని సూర్య కిరణాలు మంగళవారం స్పృశించినట్లు పూజారి శ్రీనివాస మూర్తి తెలిపారు.



నిమ్మకాయల ధరలు

తెనాలిటౌన్: మార్కెట్ యార్డులో మంగళవారం క్వింటా నిమ్మకాయలు కనిష్ట ధర రూ.4,000, గరిష్ట ధర రూ.8,000, మోడల్ ధర రూ.5,700 వరకు పలికింది.

కరోనా జీరో

గుంటూరు మెడికల్: జిల్లా వ్యాప్తంగా మంగళవారం కరోనా పాజిటివ్ కేసు ఒక్కటి కూడా నమోదు కాలేదు. జిల్లాలో ఎక్కడా కరోనా మరణాలు సంభవించ లేదు.



రంజాన్ వేళలు

	ఇఫ్తార్ (బుధ)	సహర్ (గురు)
గుంటూరు	6:27	4:37
నరసరావుపేట	6:29	4:34
బాపట్ల	6:27	4:37

న్యూస్‌రీల్

సీలింగ్ భూముల క్రమబద్ధీకరణకు అవకాశం

– జేసీ రాజకుమారి

గుంటూరు వెస్ట్: పట్టణ భూపరిమితుల చట్టానికి లోబడి ప్రభుత్వ పరిధిలో ఉన్న సీలింగ్, మిగులు భూములను క్రమబద్ధీకరించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం గొప్ప అవకాశం కల్పించిందని జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారి తెలిపారు. దీనికి సంబంధించి జీఓ నెంబర్ 84 విడుదల చేశారని చెప్పారు. దీని ప్రకారం మే 1, 2019లోపు రిజిస్టర్ కాబడిన రిజిస్టర్డ్ డాక్యుమెంట్లను పరిగణలోనికి తీసుకుంటామని చెప్పారు. 150 చదరపు గజాల వరకు అన్ని అర్హతలు ఉన్న వారికి ఉచితంగా డి-పట్టా ఇస్తామన్నారు. 150 నుంచి 300 చ.గ. వారికి బేసిక్ విలువలో 15 శాతం చెల్లిస్తే చాలన్నారు. 300 నుంచి 500 చ.గ. వాటికి బేసిక్ విలువలో 30 శాతం చెల్లించాలన్నారు. దరఖాస్తులు ఈ ఏడాది చివరి లోపు చేసుకోవాలన్నారు. దరఖాస్తు సమయంలో 50 శాతం, మిగిలిన 50 శాతం అనుమతి వచ్చిన నెల రోజులలోపు కట్టాలని తెలిపారు.

15 నుంచి సముద్రంలో వేట నిషేధం

రేపల్లె రూరల్: సముద్రంలో వేటను ఈనెల 15 నుంచి జూన్ 14 వరకు నిషేధిస్తున్నట్లు మత్స్యశాఖ అభివృద్ధి అధికారి పి.సాయిసందీప్ వెల్లడించారు. స్థానిక కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ తీరప్రాంత మత్స్యకారులు సముద్రంలో ఎవరూ చేపల వేట చేయవద్దని, వేటకు వెళ్లిన వారిపై ఏపీ ఎంఎఫ్ఆర్ యాక్ట్ కింద చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మత్స్యకారులకు వేట నిషేధకాల భృతిని మంజూరు చేసేందుకు ఫిష్ లాండింగ్ సెంటరు వారీగా వేట నిషేధకాల జాబితాను తయారు చేసేందుకు ఈ నెల 17న ఆయా పడవలను తనిఖీ బృందం లాండింగ్ సెంటర్లకు వస్తాయన్నారు. ఆ సమయానికి మత్స్యకారులు తమ పడవలను తనిఖీ నిమిత్తం నిర్దేశించిన ఫిష్ లాండింగ్ సెంటర్లలో అందుబాటులో ఉంచాలన్నారు. వేట నిషేధకాల భృతి పొందేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలలో లబ్ధిదారుడు కాని మత్స్యకారుడు మాత్రమే అర్హుడన్నారు. ఒక హౌస్ హోల్డ్‌ను ఒక కుటుంబంగా పరిగణిస్తామని, ఒక కుటుంబానికి ఒకరు మాత్రమే ఇందుకు అర్హులని చెప్పారు. 18 నుంచి 60 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలనీ, రూ.1.20 లక్షల లోపు ఆదాయం కలిగిన గ్రామీణులు, రూ.1.44 లక్షలలోపు ఆదా యం కలిగిన పట్టణ ప్రజలు అర్హులని చెప్పారు. కుటుంబంలో ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నా, ఆదాయ పన్ను చెల్లిస్తున్నా వారు ఈ భృతికి అనర్హులని వెల్లడించారు.

మే 13న జాతీయ లోక్ అదాలత్

చిలకలూరిపేటటౌన్: జిల్లా న్యాయసేవాధికార సంస్థ, మండల న్యాయసేవాధికార సంఘం ఆధ్వర్యంలో వచ్చేనెల 13 తేదీ జాతీయ లోక్అదాలత్ నిర్వహించనున్నట్లు మండల సేవాధికారసంస్థ చైర్మన్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కె.రవీంద్రరెడ్డి చెప్పారు. ఈ లోక్అదాలత్‌లో రాజీపడదగిన క్రిమినల్, సివిల్, భరణం, చెక్‌బౌన్స్ పరిష్కరించుకోవచ్చన్నారు. పట్టణంలోని రెండు న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న రాజీపడదగిన కేసులను పరిష్కరించుకోవాలని సూచించారు.

నేడు డీఎస్సీ1998 నియామకాలు

-గుంటూరు డీఈవో కార్యాలయంలో కౌన్సెలింగ్

గుంటూరు ఎడ్యుకేషన్: డీఎస్సీ-1998 క్వాలిఫైడ్ అభ్యర్థులకు మినిమం టైం స్కేల్ ప్రాతిపదికన ఉపాధ్యాయ నియామకాలు చేపట్టేందుకు బుధవారం గుంటూరులోని జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో 226 మంది అభ్యర్థులతో ఎంపిక జాబితా విడుదల చేశారు. జాబితాను http://doefnt.bofrpot.com సైట్‌లో ఉంచినట్లు డీఈవో పి.శైలజ పేర్కొన్నారు. పేర్లు ఉన్న అభ్యర్థులు బుధవారం ఉదయం 10 గంటలకు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఆధార్‌కార్డు, ఐదు పాస్‌పోర్ట్ ఫోటోలు, డీఎస్సీ-1998 హాల్ టిక్కెట్‌ను తీసుకుని గుంటూరు జిల్లా కలెక్టరేట్ వద్ద ఉన్న డీఈవో కార్యాలయంలో నిర్వహించే కౌన్సెలింగ్‌కు హాజరు కావాలని సూచించారు.

అగ్రవర్ణ పేదకు భరోసా

నేడు ఈబీసీ నేస్తం రెండో విడత నగదు జమ

- జిల్లాలో 24,501 మంది మహిళలకు అర్హత
- రూ. 36.75 కోట్లు కేటాయింపు

నెహ్రూనగర్ (గుంటూరు తూర్పు): గతంలో ఏ ప్రభుత్వమూ అగ్రవర్ణ పేదల సంక్షేమ గురించి పట్టించుకున్న దాఖలాలు లేవు. సంక్షేమ ఫలాలు కొన్ని వర్గాలకే పరిమితం చేశారు. దీంతో అగ్ర వర్గాలలో పుట్టినప్పటికీ పేదరికంతో బాధపడేవార్ని ఏ ప్రభుత్వాలు ఆదుకోక, బయటకు చెప్పుకోలేక అనేక ఇబ్బందులు పడ్డారు. తన సుదీర్ఘ పాదయాత్రలో భాగంగా అన్ని వర్గాల కష్టాలను విని, చూసి ఇప్పటి వరకు లేని సంక్షేమ పథకాలను రూపొందించారు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం వివిధ పథకాలను అమలు చేస్తున్న విషయం తెలిసిందే. అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సాగుతున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణాల పేద మహిళలకు వైఎస్సార్ ఈబీసీ నేస్తం పేరిట ఆర్థిక భరోసా కల్పిస్తోంది.

లబ్ధిదారుల ఎంపిక పారదర్శకం



వైఎస్సార్ ఈబీసీ నేస్తం పథకానికి అర్హుల ఎంపికలో ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం పార్టీలకు అతీతంగా, పారదర్శకంగా లబ్దిదారులను ఎంపిక చేయడం జరిగింది. సంక్షేమ ఫలాలను అందించడంలో ఎటువంటి వివక్షలకు తావు ఇవ్వడం లేదు. ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణాల మహిళలకు ప్రభుత్వం ఏడాదికి రూ.15 వేలు చొప్పున మూడేళ్ల పాటు అందించనుంది. అన్ని వర్గాల పేదలను ప్రభుత్వం ఆదుకుంటోంది.

–డి.దుర్గా భాయి బీసీ కార్పొరేషన్ ఈడీ



గుంటూరు జిల్లాలో ఈబీసీ నేస్తం అమలు తీరు...

విడత	లబ్దిదారులు సంఖ్య	నగదు జమ (రూ.కోట్లలో)
తొలి విడత	21,530	32.30
రెండో విడత	24,501	36.75

ఇందులో భాగంగా 45-60 ఏళ్లలోపు మహిళలకు 'ఈబీసీ నేస్తం' పథకం ద్వారా ఏడాదికి రూ.15వేల చొప్పున వరుసరగా మూడేళ్లపాటు ఇవ్వనున్నారు. ఒక్కొక్కరికీ మూడేళ్లకు కలిపి రూ.45 వేలు అందనుంది. ఇప్పటికే తొలి విడత నగదు జమ గతేడాది జనవరిలో జరగగా, రెండో విడత నేడు జమ కానుంది. ప్రకాశం జిల్లా మార్కాపురంలో రాష్ట్రస్థాయి ప్రారంభోత్సవ కార్యక్రమం జరగనుండగా అందులో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొని నగదు జమను బటన్ నొక్కి ప్రారంభిస్తారు. గుంటూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లాస్థాయి కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు ప్రజాప్రతినిధులు, ఇతర ఉన్నతాధికారులు, ఎంపిక చేసిన లబ్దిదారులు హాజరుకానున్నారు.

24,501 మందికి అర్హత

ఈబీసీ నేస్తం పథకం కింద రెడ్డి, కమ్మ, ఆర్య వైశ్య, బ్రాహ్మణ, క్షత్రియ, వెలమతో పాటూ మిగిలిన ఓసీ సామాజిక వర్గానికి చెందిన మహిళలకు ఈ పథకం వర్తిస్తుంది. అగ్రవర్ణాలలోని కాపు సామాజిక వర్గానికి కాపునేస్తం ద్వారా మహిళలకు సహాయ పడుతున్న విషయం తెలిసింది. ఈబీసీ నేస్తం ద్వారా గుంటూరు జిల్లాలో రెండో విడతకు 24,501 మంది అర్హత సాధించారు. మహిళల ఖాతాల్లో నేడు రూ.36,75,15,000 వారి బ్యాంకు ఖాతాల్లో జమ కానున్నాయి. ఆర్థిక సహాయం పొందే లబ్ధిదారుల వివరాలు గ్రామ, వార్డు సచివాలయాల్లో జాబితాలను ప్రదర్శించారు. లబ్ధిదారుల వద్దకు వెళ్లి ఆర్థిక సహాయం విషయంపై అవగాహన కల్పించారు. ఈ నగదును లబ్ధిదారుల ఖర్చు చేసుకోవడానికి ఎటువంటి ఆంక్షలు లేవు. గతేడాది జమ చేసిన తొలి విడతలో గుంటూరు జిల్లాలో 21,530 మందికి గాను రూ.32.30 కోట్లు జమ చేశారు. గతేడాది కన్నా 2,971 మంది లబ్దిదారుల సంఖ్య, రూ.4.45 కోట్ల నగదు ఈఏడాది పెరిగింది.

లబ్ధిదారులకు ఇవీ అర్హతలు

- వైఎస్సార్ చేయూత, కాపు నేస్తం పథకాలు అమలైన మహిళలు అర్హులు కారు.
- కేవలం ఆర్థికంగా వెనుకబడిన అగ్రకులాల మహిళలే అర్హులు.
- ఆధార్ కార్డు తప్పనిసరిగా ఉండాలి.
- బ్యాంకు ఖాతా కూడా వారి పేరు మీదనే ఉండాలి.
- కుటుంబ ఆదాయం గ్రామాల్లో నెలకు రూ.10 వేలు, పట్టణాల్లో రూ.12వేలకు మించరాదు.
- కుటుంబానికి మాగాని 3 ఎకరాలు, మెట్టభూమి 10ఎకరాలలోపు ఉండోచ్చు.
- కుటుంబంలో ఎవరూ ప్రభుత్వ ఉద్యోగిగా ఉండకూడదు.
- పెన్షనర్ కూడా ఉండకూడదు. అయితే పారిశుధ్య కార్మికులకు ఈ విషయంలో మినహాయింపు ఉంది.
- కుటుంబ సభ్యులెవరి పేరు మీద నాలుగు చక్రాల వాహనం ఉండకూడదు.
- ట్యాక్సీ, ఆటో, ట్రాక్టర్ ఉండోచ్చు.
- పట్టణాల్లో 750 చదరపు అడుగులకు మించి స్థలం ఉండరాదు.
- కుటుంబంలో ఆదాయపన్ను కడుతున్నవారు ఉండకూడదు.
- ఇంటిగ్రేటెడ్ సర్టిఫికేట్, పదో తరగతి, ఓటరు ఐడీ కార్డుల ద్వారా పుట్టిన తేదీని పరిగణలోకి తీసుకుంటారు.

నివాళి



మహిళా సాధికారతకు బాటలు వేసిన గొప్ప మహనీయులు మహాత్మా జ్యోతి రావ్ పూలే అని కొనియాడారు మంత్రి విడదల రజిని. మహాత్మా జ్యోతిరావ్ పూలే 197వ జయంతి కార్యక్రమాన్ని మంగళవారం చిలకలూరిపేటలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పూలే చేసిన సేవలను కొనియాడారు. –చిలకలూరిపేట



గుంటూరు నగరంలోనూ పూలే 197వ జయంతి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ వేణుగోపాలరెడ్డి స్థానిక హిందూకళాశాల సెంటరులోని పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి ఆయన సేవలను కొనియాడారు. జేసీ రాజకుమారి, ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావులు కూడా పూలే విగ్రహానికి నివాళులర్పించారు. –సాక్షి, గుంటూరు

పులకించిన కొండపాటూరు

- పోలేరమ్మ తల్లి తిరునాళ్లకు పోటెత్తిన భక్తజనం
- ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చిన జగన్మాత

కొండపాటూరు (కాకుమాను): భక్తుల కొంగు బంగారం జగజ్జనని, కోరిన కోర్కెలు తీర్చే తల్లి శ్రీ కొండపాటూరు పోలేరమ్మ తల్లి తిరునాళ్ల మహోత్సవం మంగళవారం అత్యంత వైభవంగా జరిగింది. రాష్ట్రం నలుమూలల నుంచి భక్తజనం తరలివచ్చిన అమ్మను పూజలు నిర్వహించారు.

ప్రత్యేక ఆకర్షణగా శిడిమాను

తిరునాళ్ల మహోత్సవంలో ప్రధాన ఘట్టం శిడిమాను. ఒక పెద్ద దూలానికి చివరి భాగాన ఒక ఇనుప బోను ఏర్పాటు చేసి అందులో ఒక శిడిపోతును ఏర్పాటు చేస్తారు. శిడిమానుకు రైతులు పండించిన వివిధ రకాల పంటలను కట్టి తమను చల్లగా చూడాలంటూ ప్రత్యేక పూజలు చేశారు. శిడిమాను బయలుదేరే సమయంలో అమ్మవారి స్వరూపంగా భావించే శిడిపోతుపైకి భక్తులు జీడికాయలు విసురుతారు. ఆ కాయలు బోనులో ఉన్న మేకపోతుకు తాకితే తమ కోర్కెలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం. అనంతరం శిడిమానును గ్రామంలో గ్రామోత్సవం నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థం గుంటూరు, బాపట్ల, పొన్నూరు, చిలకలూరిపేట డిపోల నుండి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు. తిరునాళ్ల ఏర్పాట్లను ఆలయ కమిటీ చైర్మన్ రామినేని నాగవేణి, తిరుపతయ్య దంపతులు, ఈవో సురేష్ కుమార్, కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.



శిడిమానును గ్రామోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం



అమ్మవారి మూలవిరాట్

ప్రత్యేక బందోబస్తు

తిరునాళ్లలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా డీఎస్పీ ప్రకాష్ బాబు ఆధ్వర్యంలో 9 మంది సీఐలు, 33 మంది ఎస్ఐలు, 125 మంది పోలీస్‌లు, 30 మంది హోంగార్డులతో బందోబస్తు నిర్వహించారు. సాయంత్రం క్రైం అడిషనల్ ఎస్పీ అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు అనంతరం సిబ్బందికి పలు సూచనలు చేశారు.

సామాజిక విప్లవ ప్రదాత జ్యోతిరావ్ పూలే

జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా



జెడ్పీలో జ్యోతిరావ్ పూలే చిత్రపటం వద్ద హెనీ క్రిస్టినా, మోహన్‌రావు

గుంటూరు ఎడ్యుకేషన్: అణగారిన వర్గాల అభ్యున్నతి కాంక్షించిన జ్యోతిరావ్ పూలే సామాజిక విప్లవ ప్రదాతగా నిలిచారని జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా పేర్కొన్నారు. మంగళవారం జెడ్పీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మహాత్మా జ్యోతిరావ్ పూలే 197వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా హెనీ క్రిస్టినా మాట్లాడుతూ జనాభా దామాషా ప్రకారం అట్టడుగు వర్గాలకు రాజ్యాధికారం కల్పించాలని మొట్ట మొదటిసారిగా సామాజిక న్యాయ నినాదాన్ని ఎలుగెత్తి చాటిన జ్యోతిరావ్ పూలే ఆశయాలు బాటలో ప్రతి ఒక్కరం ముందుకు వెళదామని పిలుపునిచ్చారు. సీఈవో జె. మోహన్‌రావు మాట్లాడుతూ అణగారిన వర్గాలకు విద్యను అందించేందుకు జ్యోతిరావ్ పూలే తన సతీమణి సావిత్రిబాయి పూలేతో కలిసి పాఠశాలలను స్థాపించారని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ బత్తుల అనురాధ, జెడ్పీటీసీలు కృష్ణారెడ్డి, గుల్జార్ బేగం, ఏవో శ్రీనివాసరావు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ట్యాబ్‌పై బోధనకు శిక్షణ

- జిల్లా విద్యాశిక్షణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహణ
- 75 శాతం ఉపాధ్యాయులు హాజరు
- ఆన్‌లైన్ శిక్షణకు హాజరుకాని వారికి మరో అవకాశం



ఉమ్మడి జిల్లాలోని ఉపాధ్యాయులకు ఆన్‌లైన్ ద్వారా శిక్షణ ఇస్తున్న దృశ్యం

యడ్లపాడు: ప్రభుత్వ పాఠశాలల్లో ఎనిమిదో తరగతి అభ్యసించే విద్యార్థులకు బైజూస్ ట్యాబ్‌ల ద్వారా సమగ్ర బోధన చేయాలని డైట్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ఎం సుభాని తెలిపారు. మంగళవారం బైజూస్ ట్యాబ్‌ల వినియోగం, బోధన ప్రక్రియ, నిర్వహణ అంశాలపై ఆన్‌లైన్ శిక్షణ ఇచ్చారు. బోయపాలెం జిల్లా విద్యాశిక్షణ సంస్థ ఆధ్వర్యంలో గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లోని 5వేల మంది ఉపాధ్యాయులకు ఐదు విభాగాలుగా ఈ శిక్షణ అందించారు. శిక్షణలో ట్యాబ్ ఆవశ్యకత, వాటి నిర్వహణను డైట్ కళాశాల అధ్యాపకులు సౌజన్య, డాక్టర్ ప్రసాద్‌లు అవగాహన కల్పించారు. ప్రొగ్రాం స్టేట్‌నోడల్ ఆఫీసర్ హెచ్.పి.ఎస్. రమేష్ కుమార్ లాంగ్వేజెస్‌కు సంబంధించిన కంటెంట్‌పై త్వరలో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. టెక్నోరో కంపెనీ ప్రతినిధులు సుమన్, సాయికృష్ణ ట్యాబ్ పాలసీ, కొత్తప్యాచ్ ఇన్‌స్టాల్ చేయడం, వాటి సెక్యూరిటీ గురించి వివరించారు. ట్యాబ్‌లు రిపేర్లు వచ్చినట్లయితే గ్రామ/వార్డు సచివాలయ ఎడ్యుకేషనల్, డిజిటల్ అసిస్టెంట్ సహాయంతో సరిచేసి విద్యార్థులకు ఇవ్వాలని తెలిపారు. ఆన్‌లైన్ శిక్షణకు హాజరు కాని శిక్షణ ఇవ్వనున్నట్లు ప్రిన్సిపాల్ సుభాని తెలిపారు.

సైన్స్ పరీక్ష ఇలా రాయండి!

- ఫిజికల్ సైన్స్, బయలాజికల్ సైన్స్‌కు కలిపి ఒకే ప్రశ్నపత్రం
- ఒకే ప్రశ్నపత్రంలో రెండు సబ్జెక్టులకు వేర్వేరుగా ప్రశ్నలు
- టెన్త్ విద్యార్థులకు డీఈవో సూచనలు

గుంటూరు ఎడ్యుకేషన్: పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో భాగంగా గురువారం జరగనున్న సైన్స్ పరీక్షకు హాజరుకానున్న విద్యార్థులు పరీక్ష రాసే విషయంలో పలు జాగ్రత్తలు పాటించాలని జిల్లా విద్యాశాఖాధికారి పి.శైలజ మంగళవారం తెలిపారు. ఈ మేరకు టెన్త్ సైన్స్ పరీక్ష రాయనున్న విద్యార్థులకు ప్రభుత్వ పరీక్షల విభాగ డైరెక్టర్ డి. దేవానందరెడ్డి పలు సూచనలు చేశారని చెప్పారు. ఫిజికల్ సైన్స్, బయలాజికల్ సైన్స్ ప్రశ్నలు ఒకే ప్రశ్నాపత్రంలో ఉంటాయని తెలిపారు. ప్రశ్నాపత్రం పార్ట్-ఏలో ఒకటి నుంచి 16 వరకు ఫిజికల్ సైన్స్ నుంచి, పార్ట్-బీలో 17 నుంచి 33 వరకు బయలాజికల్ సైన్స్ నుంచి ప్రశ్నలు ఉంటాయని వివరించారు. జవాబులు రాసేందుకు వేర్వేరుగా ఓఎంఆర్‌లు కలిగిన రెండు 12 పేజీల బుక్‌లెట్లు ఒకేసారి అందిస్తామని, సంబంధిత ఓఎంఆర్‌లపై ఫిజికల్ సైన్స్, బయలాజికల్ సైన్స్ అని ముద్రితమై ఉంటాయని వివరించారు. ఫిజికల్ సైన్స్, బయాలాజికల్ సైన్స్‌కు సంబంధించిన సమాధానాలను ఆయా జవాబుపత్రాల బుక్‌లెట్లలోనే రాయాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో ఇన్విజిలేటర్లు పరీక్షా ప్రారంభానికి ముందుగానే పరీక్షా గదిలోని విద్యార్థులకు దీనిపై అవగాహన కల్పించి, కేటాయించిన జవాబు పత్రంలోనే సమాధానాలు రాసే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు.

కోవిడ్‌ను ఎదుర్కొనేందుకు సన్నద్ధం



జీజీహెచ్‌లో మాక్‌డ్రిల్ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

- డీఎంహెచ్ఓ డాక్టర్ శ్రావణ్‌బాబు
- గుంటూరు జీజీహెచ్‌లో మాక్ డ్రిల్



గుంటూరు మెడికల్: కోవిడ్ ఎమర్జెన్సీని ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా ఉన్నామని గుంటూరు డీఎంహెచ్ఓ డాక్టర్ అమర్తలూరి శ్రావణ్‌బాబు అన్నారు. మంగళవారం గుంటూరు జీజీహెచ్‌లో కోవిడ్ మాక్ డ్రిల్ జరిగింది. కోవిడ్ పాజిటివ్ కేసులు జీజీహెచ్‌కు వస్తే వారికి ఏవిధంగా వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయాలి, వార్డులోకి ఏవిధంగా తరలించాలి, అత్యవసరమైతే ఆక్సిజన్ ఏవిధంగా అందించాలనే విషయాలపై వైద్యులు, వైద్య సిబ్బందికి మాక్‌డ్రిల్ నిర్వహించారు.

డీఎంహెచ్ఓ డాక్టర్ అమర్తలూరి శ్రావణ్‌బాబు, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ నీలం ప్రభావతి మాక్ డ్రిల్‌లో భాగంగా అత్యవసర సేవల విభాగం, ఆక్సిజన్ ప్లాంట్లు, పీఎస్ఏ ప్లాంట్లు, ఐసీయూ, వెంటిలేటర్లు, ఆక్సిజన్ పైపులైనులు, డ్రగ్స్, తదితర విభాగాలను పరిశీలించారు. ఈసందర్భంగా డీఎంహెచ్ఓ మీడియాతో మాట్లాడుతూ కొద్దిరోజులుగా కరోనా పాజిటివ్ కేసులు నెమ్మదిగా పెరుగుతున్నాయని వివరించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు తాము కోవిడ్ చికిత్సలు అందించేందుకు సిద్ధమవుతున్నామన్నారు. ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు ఉన్నాయని, కోవిడ్ పాజిటివ్ కేసులు పెరిగినా ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి మాట్లాడుతూ కోవిడ్ బాధితుల కోసం ఆసుపత్రిలో 224 గదిలో ప్రత్యేకంగా 50 పడకలు అందుబాటులో ఉంచామన్నారు. వాటిల్లో వెంటిలేటర్లు, సీప్యాప్ మాస్క్‌లు సిద్ధం చేసి ఉంచామన్నారు. గర్భిణులకు కోవిడ్ సోకితే అలాంటి వారికి ప్రత్యేక వైద్య సేవలు అందించేందుకు 116వ వార్డు గది సిద్ధం చేశామన్నారు. అక్కడే గర్భిణులకు కాన్పు చేయడం, శస్త్రచికిత్సలు చేయడం జరుగుతుందన్నారు. బీక్లాస్ రూములు 20 సిద్ధం చేసి ఉంచామన్నారు.

పేదల ఆరోగ్యానికి భరోసా 'ఫ్యామిలీ డాక్టర్'

జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి

గుంటూరు వెస్ట్: పేద ప్రజల ఆరోగ్యానికి భరోసాగా నిలిచే ఫ్యామిలీ డాక్టర్ విధానం మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరముందని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో సమావేశ మందిరంలో నిర్వహించిన వైద్య ఆరోగ్య శాఖ సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఈ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అధికారికంగా ప్రారంభించిందన్నారు. వైద్యులు, సిబ్బంది దీనిపై అంకితభావంతో పనిచేయాలని సూచించారు. జిల్లాలో ఫీవర్ సర్వే ద్వారా గుర్తించిన 800 మందికి కోవిడ్ పరీక్షలు నిర్వహించి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అవసరం మేరకు ఐసొలేషన్ కిట్స్ ద్వారా చికిత్స అందించాలన్నారు. పెదనందిపాడు పీహెచ్‌సీ పరిధిలోని వైద్యులు ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాలకు సరిగ్గా హాజరుకావడంలేదన్న విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. వీరికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని డీఎంహెచ్‌ఓను ఆదేశించారు. నిర్ణీత సమయాల్లో వైద్యులు అందుబాటులో ఉండాల్సిందేనన్నారు. ఉద్యోగాన్ని తేలిగ్గా తీసుకుని గైర్హాజరైతే కఠిన చర్యలకు వెనుకాడనని కలెక్టర్ హెచ్చరించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎ.శ్రావణ్ బాబు, డీసీహెచ్‌ఎస్ డాక్టర్ హనుమంతరావు, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి, అధికారులు పాల్గొన్నారు.

వేంకటాచల మహత్త్యం గ్రంథావిష్కరణ

నగరంపాలెం: స్థానిక బృందావన్‌గార్డెన్స్‌లోని కంచి కామకోటి పీఠ పాలిత వేంకటేశ్వర స్వామి దేవాలయ ఆవరణలోని అన్నమయ్య కళావేదికపై మంగళవారం కంచి కామకోటి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతి మహాస్వామి మంగళా శాసన పూర్వకంగా వేంకటాచల మాహత్మ్యం గ్రంథావిష్కరణ చేశారు. స్వామి అనుగ్రహభాషణం చేస్తూ సనాతన ధర్మ పరిరక్షణే మానవ జాతికి రక్ష అని ఆయన పేర్కొన్నారు. సభా కార్యక్రమానికి గౌరవ అతిథులుగా ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యు.దుర్గాప్రసాద్, ఏపీ శాసనసభ సెక్రటరీ జనరల్ పి.పి.కె.రామాచార్యులు, ఆత్మీయ అతిథులుగా వీజీఎస్ పబ్లిషర్స్ చైర్మన్ శిరం రామారావు, ఆలయ పాలకమండలి అధ్యక్షుడు సీహెచ్ మస్తానయ్య, భారతి ధార్మిక విజ్ఞాన పరిషత్ వ్యవస్థాపకుడు బొల్లేపల్లి సత్యనారాయణ హాజరవ్వగా, గ్రంథ సమీక్షకులు ఆచార్య ధూళిపాళ రామకృష్ణ, గుదిమెళ్ల కూర్మనాథన్, గ్రంథకర్త డాక్టర్ దీవి నరసింహదీక్షిత్ పాల్గొన్నారు.

అత్యంత విలువైన టిడ్కో ఇళ్లను కోల్పోవద్దు

పట్టాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ మురుగుడు



టిడ్కో లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను అందజేస్తున్న ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు

మంగళగిరి: నగర నడిబొడ్డున అత్యంత విలువైన టిడ్కో ఇళ్లను కోల్పోవద్దని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే) కోరారు. నగర పాలకసంస్థ కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో టిడ్కో లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ నగరంలో టిడ్కో ఇళ్లను నగరం నడిమధ్యలో సకల వసతులతో అత్యాధునిక టెక్నాలజీతో నిర్మించడం జరిగిందన్నారు. లబ్ధిదారులు ఎవరూ టిడ్కో ఇళ్లను అనవసరంగా విక్రయించుకోవడం, తాకట్టు పెట్టుకుని కోల్పోవద్దని కోరారు. టిడ్కో ఇళ్లను లబ్ధిదారులు విక్రయించినా, అద్దెకు ఇచ్చినా వారి ఇంటిని రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు.

తాగునీటి ఎద్దడి తలెత్తనీయవద్దు..

నగర పరిధిలోని యర్రబాలెం, నవులూరుతో పాటు ఎక్కడా తాగునీటి ఎద్దడి రానివ్వొద్దని ఎమ్మెల్యే ఆర్కే అధికారులకు సూచించారు. కమిషనర్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో తాగునీటి సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నగర కమిషనర్ యు.శారదాదేవి, అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మీపతిరావు, ఏసీపీ వెంకటేశ్వర్లు, డీఈ కృష్ణారెడ్డి, ఏఈ కిషోర్, టీపీఓ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డీఎల్‌ఎస్‌ఏలో ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

గుంటూరు లీగల్: జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ(డీఎల్‌ఎస్‌ఏ)లో అవుట్ సోర్సింగ్ విధానంలో పని చేసేందుకు పలు ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి వై.వి.ఎస్.బి.జి. పార్థసారథి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. టైపిస్ట్ కమ్ అసిస్టెంట్, ఖాళీలు-1, జీతం రూ.18,500, కార్యాలయ సబార్డినేట్లు, ఖాళీలు -2, జీతం రూ. 15,000. ఆసక్తిగలవారు తమ దరఖాస్తులను చైర్మన్, జిల్లా న్యాయ సేవల అథారిటీ, గుంటూరు చిరునామాకు పంపాలని సూచించారు. ఏప్రిల్ 21 దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ అని పేర్కొన్నారు. మిగిలిన వివరాలను జిల్లా కోర్టు వెబ్‌సైట్‌లో చూడాలని తెలియజేశారు.

బడుగువర్గాల ఆశాజ్యోతి మహాత్మా పూలే

- పూలే దంపతుల విగ్రహాల ఏర్పాటుకు సానుకూలం
- బీసీ స్టడీ సర్కిల్‌కు స్థలం కేటాయింపునకు సంసిద్ధం
- మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకల్లో వక్తలు



మాట్లాడుతున్న కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, వేదికపై ఎమ్మెల్యేలు ముస్తఫా, కిలారి వెంకట రోశయ్య, మందకృష్ణ మాదిగ, కేసన శంకరరావు

నగరంపాలెం: మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలు, సిద్ధాంతాలను సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ముందుకు తీసుకెళ్తున్నారని పలువురు ఎమ్మెల్యేలు, వక్తలు పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయంలో బీసీలకు అగ్ర తాంబులం వేశారని అన్నారు. ఏపీ ప్రభుత్వం - వెనుకబడిన తరగతుల సంక్షేమం ఆధ్వర్యంలో మంగళవారం వెంకటేశ్వర విజ్ఞా మందిరంలో మహాత్మా జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలు జరిగాయి. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే ముస్తఫా అధ్యక్షత వహించి మాట్లాడారు. పశ్చిమ ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే సంస్కరణలకు నాంది పలికారని అన్నారు. పొన్నూరు ఎమ్మెల్యే కిలారి రోశయ్య మాట్లాడుతూ అనాడు సామాజిక రుగ్మతలను తొలగించేందుకు చదువు ఒక్కటే ఏకైక మార్గమని పూలే గుర్తించారని అన్నారు. పూలే, బీఆర్ అంబేడ్కర్, బాబు జగ్జీవన్‌రామ్ ఆశయాలను సీఎం వైఎస్ జగన్ పుణికి పుచ్చుకున్నారని చెప్పారు. చదువుతో పేదరికాన్ని జయించవచ్చునని సీఎం జగన్ గ్రహించి, విద్యపై ప్రత్యేక శ్రద్ధపెట్టారని అన్నారు. జడ్పీ చైర్‌పర్సన్ హెనీక్రిస్టినా మాట్లాడుతూ జ్యోతీరావు పూలే గొప్ప సంఘసంస్కర్త అని, ప్రజలు అందరూ ఒక్కటేనని నినదించారని పేర్కొన్నారు. సీఎం వైఎస్ జగన్ కూడా అదే పంథాలో ముందుకెళ్తున్నారని అన్నారు. బీసీలకు పెద్దపీట వేశారని, ఉద్యోగవకాశాలు, రాజకీయాల్లోనూ నామినేటెడ్ చైర్మన్లు, డైరక్టర్ల పదవులిచ్చి గుర్తించారని చెప్పారు. ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ పూలే అనేక సంస్కరణలను తీసుకొచ్చారని అన్నారు. ఎకరం స్థలాన్ని బీసీ స్టడీ సర్కిల్‌కు కేటాయించి, పక్కా భవనాలు నిర్మించాలని కోరారు. మేయర్ కావటి మనోహర్‌నాయుడు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ బీసీలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, ఎన్నో రాజకీయ పార్టీలు బీసీలను బలహీన వర్గాలుగా చూశాయని ఆరోపించారు. జీఎంసీ పరిధిలో బీసీ స్టడీ సర్కిల్‌కు ఎకరం స్థలం మంజూరు చేసేందుకు సిద్ధమన్నారు. ప్రజా రాకపోకలకు ఇబ్బందుల్లేకుండా పూలే, సావిత్రి భాయి విగ్రహాల ఏర్పాటుకు సానుకూలమని చెప్పారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ పూలే దంపతుల విగ్రహాల ఏర్పాటుని పెద్ద మనస్సుతో పరిష్కరించాలని అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే దంపతులకు భారతరత్న ప్రకటించాలని, దాని సాధనకై జరిగే పోరాటంలో క్రియాశీల పాత్ర పోషిస్తామన్నారు. విద్యను ఆయుధంగా మలిచిన వ్యక్తి పూలే అని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ మహిళోద్ధరణకు శ్రీకారం చుట్టిన మహనీయుడు పూలే అని అన్నారు. ఆయన ఆశయాలు, సిద్ధాంతాలు ఆచరణీయమని చెప్పారు. జేసీ రాజకుమారి మాట్లాడుతూ జ్యోతిరావు పూలే విద్యను ప్రోత్సహించారని, మహిళల అభ్యున్నతి కోసం కృషి చేశారని పేర్కొన్నారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు మాట్లాడుతూ పూలే జయంతి వేడుకలను ప్రభుత్వ ఆదేశాలతో రాష్ట్రం అంతటా నిర్వహించడం అభినందనీయమని అన్నారు. బీసీలకు సీఎం న్యాయం చేస్తున్నారని పేర్కొన్నారు. విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల రాష్ట్ర చైర్‌పర్సన్ ముంతాజ్, బీసీ సంఘాల ప్రతినిధులు కుమ్మర క్రాంతి కుమార్, చిన్నప్పరెడ్డి, టి.నరసింహారావు, సీహెచ్.వాసు, కె.నాగేశ్వరరావు, నాగమల్లేశ్వరరావు, వైకే, దొంత సురేష్, జూపూడి శ్రీనివాసరావు, కార్పొరేటర్ రవి, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

పూలే ఆశయ సాధనకు సీఎం జగన్ కృషి..

ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి

పట్నంబజారు: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయ సాధన దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని ఎమ్మెల్సీ, వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి పేర్కొన్నారు. జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా హిందూ కాలేజ్ సెంటర్‌లోని ఆయన విగ్రహానికి గుంటూరు నగర మేయర్ కావటి మనోహర్, డిప్యూటీ మేయర్లు వనమా బాలవజ్రబాబు, షేక్ సజీల, మిర్చి యార్డు చైర్మన్ మద్దిరెడ్డి సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ అధ్యక్షుడు మందపాటి శేషగిరిరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్ లతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎమ్మెల్సీ అప్పిరెడ్డి మాట్లాడుతూ అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని కీర్తించారు. పూలే చూపిన బాటలో నడుస్తూ సీఎం జగన్ అసమానతలు లేని అభివృద్ధికరమైన సమాజ ఆవిష్కరణకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారన్నారు. అన్ని రంగాలలో 50 శాతానికి మించి మహిళలకు ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా మహిళా సాధికారత దిశగా ముందడుగు వేస్తున్నారన్నారు.



పూలే విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, మేయర్ కావటి, డిప్యూటీ మేయర్ వజ్రబాబు

గుంటూరు మేయర్ కావటి మనోహర్‌నాయుడు మాట్లాడుతూ సమసమాజ స్థాపనకు కృషి చేసిన మహనీయుడని పూలే అని అన్నారు. అదేవిధంగా



పూలే విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు డొక్కా మాణిక్యవరప్రసాద్

వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు డొక్కా మాణిక్య వరప్రసాద్ హిందూ కళాశాల సెంటర్‌లోని పూలే విగ్రహానికి ఘన నివాళులర్పించారు.

పన్ను చెల్లింపులకు అదనపు క్యాష్ కౌంటర్లు

నెహ్రూనగర్: ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి (2023-24) సంబంధించిన ఆస్తి పన్నును ఏకమొత్తంగా ఏప్రిల్ నెలాఖరులోపు చెల్లించేవారికి మొత్తం పన్నుపై 5 శాతం రాయితీ లభిస్తుందని, డిమాండ్ నోటీసుల కోసం వేచి చూడకుండా కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్‌లను సంప్రదించి పన్ను చెల్లించి రాయితీని సద్వినియోగం చేసుకోవాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన 5 శాతం రాయితీ అవకాశాన్ని గుంటూరు నగరంలో మంగళవారం నాటికి 10,841 మంది సద్వినియోగం చేసుకున్నారని, ఈ నెల 30లోపు ఆస్తి పన్నుని ఏక మొత్తంగా చెల్లించి మిగిలిన వారు కూడా పన్ను రాయితీని వినియోగించుకోవాలని కోరారు. ఆస్తి, ఖాళీ స్థలపన్నుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకొని ఈ నెలాఖరు లోపు ఆస్తి పన్ను చెల్లించి రాయితీ పొందాలని కోరారు. పన్ను చెల్లింపు సమాచారం కోసం ప్రధాన కార్యాలయం, సర్కిల్ కార్యాలయాల్లో ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 వరకు పని చేసేలా హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేశామని, పన్ను చెల్లింపునకు నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం, సర్కిల్ కార్యాలయంలలో, అదనపు క్యాష్ కౌంటర్లను భారత్ పేటలోని 140, పెద్ద పలకలూరు రోడ్ లోని 106, వసంతరాయపురం మెయిన్ రోడ్ లోని 148 వార్డ్ సచివాలయాల్లో కూడా ఏర్పాటు చేశామన్నారు.

మద్యం మత్తులో ఘర్షణ.. వ్యక్తి హత్య



రవి మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్‌హెచ్‌ఓ రామానాయక్

గుంటూరు ఈస్ట్: మద్యం మత్తులో స్నేహితుడిని హత్య చేసిన వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. అరండల్‌పేట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శారదాకాలనీకి జి.రవి(35), అదే ప్రాంతానికి చెందిన బాజీలు స్నేహితులు. ఇరువురు బేల్దారి పనులు చేసుకుంటూ జీవిస్తుంటారు. మంగళవారం ఉదయం ఇరువు మద్యం సేవించి అమరావతి రోడ్డులో వెళుతూ గొడవ పడ్డారు. ఘర్షణపడుతున్న సమయంలో స్థానికులు వారిని సర్ది చెప్పి పంపించారు. బాజి మళ్లీ మద్యం సేవించి రవి వద్దకు వచ్చి గొడవ పడి, పక్కనే ఉన్న బండరాయితో రవి తలపై మోదాడు. తీవ్రగాయమై, రక్తస్రావం జరిగి ఘటనా స్థలంలోనే రవి మృతిచెందాడు. ఎస్‌హెచ్‌ఓ రామానాయక్ ఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించి మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

COACHING

■ షార్ట్‌కట్స్ కోచింగ్ ఫర్ AP EAPCET-2023. అత్యుత్తమ ఫాకల్టీచే విద్యాబోధన, హాస్టల్ వసతి కలదు. సంప్రదించండి: శ్రీ దివ్య ఇన్‌స్టిట్యూషన్స్, 2/3, అరండల్‌పేట, గుంటూరు 73865 51911, 73967 55801

HOME TUTION

■ Physics & Chemistry సబ్జెక్టులకు NEET, IIT, EAMCET, CBSE, ICAR లకు సీనియర్ లెక్చరర్స్‌చే విద్యాబోధన. సంప్రదించండి సెల్: 9866324681.

REAL ESTATE

TOLET

■ గుంటూరు సిటీ, కోబాల్ట్ పేట, 2/1 నందు ఇల్లు అద్దెకు కలదు. ఉద్యోగ కుటుంబమునకు ఇవ్వబడును. సంప్ర:: 9346446079

SERVICES

■ అతి తక్కువ వడ్డీతో ఇల్లు, వ్యక్తిగత టేక్ ఓవర్, మార్టిగేజ్ లోన్స్ కలవు. CIBIL స్కోర్ తక్కువ ఉన్న ఫైనాన్స్ ఇవ్వబడును. ఏజెంట్లు కావలెను. ✆ 9115551443.

■ అతి తక్కువ డాక్యుమెంట్స్‌తో రుణాలు ఇవ్వబడును. వ్యక్తిగత, ప్రాపర్టీ, వ్యాపారం, వ్యవసాయం, మార్ట్‌గేజ్ రుణాలు ఇవ్వబడును. సంప్రదించండి: 7731886547.

BUSINESS OFFER

■ Globale avanu కంపెనీకి ప్రాతినిధ్యం వహించడానికి ఆంధ్రప్రదేశ్ & తెలంగాణలో బీసీ అర్హతకల్గి మంచి నైపుణ్యం కలిగిన ఏజెంట్స్ కావలెను. మంచి జీతం & Incentives. ✆ 7428088734

■ MLM లీడర్లు, RMP లకు శుభవార్త BP, షుగర్, స్కిన్, సంతాన, సెక్స్ సమస్యలకు అద్భుత రిజల్ట్ ఇస్తున్న ఫుడ్ సప్లిమెంట్ మార్కెటింగ్ ద్వారా ప్రతివారం అత్యధిక ఆదాయం. 77026 32283.

■ నూతనంగా ప్రారంభం అవుతున్న ప్రైవేటు లిమిటెడ్ కంపెనీకు ఏజెంట్స్ కావలెను. మంచి కమీషన్, ప్రతి నెల ఆదాయం. గుంటూరు 8464001188

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999

WANTED

■ ప్రముఖ సంస్థలో సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ బోడవరం నందు, సెక్యూరిటీ గార్డ్స్ తెనాలి, చింతలపూడి ఏరియాలలో పనిచేయుటకు జంట్స్ కావలెను. Q:10th ✆ 6300049654/ 8106220281

■ గుంటూరులోని హాస్పిటల్‌లో పని చేయుటకు ANM, GNM నర్సులు మరియు DMLT ల్యాబ్ టెక్నీషియన్స్ కావలెను. సంప్ర: 94402 13994

■ JH ఫ్యాషన్స్ నందు పనిచేయుటకు సేల్స్‌మెన్ & సేల్స్ గర్ల్స్ మరియు అకౌంటెంట్ అర్జెంటుగా కావలెను. 2 సం॥ల అనుభవం గలవారికి ప్రాధాన్యత. సంప్ర: ఇన్నర్ రింగ్‌రోడ్డు, గుంటూరు. 8499419944, 6300992633

■ అకౌంటెంట్ కమ్ ఆఫీస్ అసిస్టెంట్ కావలెను. బీకాం, 5 సం॥లు కంప్యూటర్ అకౌంట్స్‌పై అనుభవం, తెలుగు, ఇంగ్లీష్‌లపై పరిజ్ఞానం, ఆసక్తి గలవారు రెజ్యూములను hoadvtjobs@gmail.com కు పంపగలరు.

■ Need a marketing executive / PRO to work for a physiotherapy hospital. Qul:any degree with good communication skills. Min:1-2y experience in marketing. Sal:15K-20K (Based on their experience and communication skills)+TA+10% incentives. location:Guntur ✆ 8099421178

■ ప్రముఖ సెక్యూరిటీ సంస్థ నందు పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ అకౌంటెంట్, ఫీల్డ్ ఆఫీసర్స్ కావలెను. వయస్సు: 55సం॥ లోపు. 8639281124, 9912138781

■ గుంటూరు శాకాని రోడ్+బ్రాడీపేటలో వర్క్ చేయుటకు లేడీ టెలికాలర్స్ 60 కావలెను. నో టార్గెట్స్, P/T, F/T, T: 9am-6pm h/w సౌకర్యం కలదు. మంచి జీతం. సంప్ర:: 9985754852, 7386081958

■ అతి తక్కువ పెట్టుబడితో కంపెనీ నుండి పంపించే పాత రికార్డ్స్ చూసి కొత్తరికార్డ్స్ వ్రాసినందుకు వారంవారం అధిక ఆదాయం పొందండి. వివరాలకు ఫోన్ చేయండి. 77308 99508

■ అతిథిగృహ ఫుడ్స్, లక్ష్మీపురం, గుంటూరులో పనిచేయుటకు 5సం॥ల అనుభవం గల సేల్స్ గర్ల్స్ కావలెను. జీతం:రూ.15000/-, టైం: 8am-9pm/9am-10pm అనుభవం లేని వారిని కూడా తీసుకొనబడును. వయస్సు: 18 నుండి 30సం॥లు సంప్ర:: 9399971898

■ శ్రీలక్ష్మి హోమ్‌కేర్: Hydలో వృద్ధులకు, పేషెంట్లకు సేవ చేయుటకు బేబీకేర్ ఇంటి/వంటపనికి స్త్రీ/పు॥ కావలెను. జీతం: 16k-18k రూం+మీల్స్‌ఫ్రీ ✆ 8347148051

■ గుంటూరు ఇన్నర్‌రింగ్‌రోడ్ రైల్వేగేటు దగ్గర HP పెట్రోలు బంక్ నందు పనిచేయుటకు పంప్‌బాయ్స్ అర్జెంటుగా కావలెను. మంచి జీతం. సంప్ర: 9441128320, 9700114499

■ Raavis Unisex Salon నందు పని చేయుటకు కంప్లీట్ బ్యూటీషియన్ వర్క్ వచ్చిన లేడీ బ్యూటీషియన్ కావలెను. విద్యానగర్ 1వ లైను, గుంటూరు. 8790257566

■ ఇంటి దగ్గర ఉండి మా కంపెనీ బల్బులు ఫిట్ చేసి ఇవ్వడం ద్వారా నెలకి 15,000-20,000 వరకు జీతం మరిన్ని వివరాలకై. 9063132743

■ పంజాబ్‌నేషనల్ బ్యాంక్ మెట్‌లైఫ్‌లో డిస్ట్రిబ్యూషన్ మేనేజర్స్,ఇన్సూరెన్స్ మేనేజర్స్, అడ్వైజర్స్ కావలెను. P/T వర్క్ ఫ్రమ్ హోమ్ శాలరీ+ ఇన్సెంటివ్+ ఐఆర్‌డిఏ ఎగ్జామ్ ట్రైనింగ్ & జాబ్ 9949839400

■ సెక్యూరిటీ గార్డ్స్: గుంటూరు ఆటో నగర్ మరియు పరిసర ప్రాంతములలో 12గం॥ డ్యూటీ చేయుటకు కావలెను. జీతం: 12000 ✆ 9030330666

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. జీతం: 15000+ ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509588

■ ప్రముఖ బ్యాంక్ నందు పని చేయుటకు డిగ్రీ అర్హత కల CSO, క్లర్క్స్, క్యాషియర్స్, బ్యాంక్ ఆఫీసర్ అర్జెంటుగా కావలెను(M/F). ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో సంప్రదించండి. 90009 86494.

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. 9573633520, 9059633520

■ హరేకృష్ణ హోంకేర్ నందు వృద్ధులను పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం, జీ: 16K-18K విజయవాడ. ఫోన్ 9840528899, 9640848899

■ మర్చంట్ నేవీలో ఖాళీలు పురుషుల కోసం డైరెక్ట్ షిప్పింగ్ కంపెనీ ఖాళీలు. విభాగం: ఇంజిన్, డెక్, కుక్. వయసు : 18-28. అర్హత:10వ తరగతి ఉత్తీర్ణత & ఆ౦తకంటే ఎక్కువ. Makira Marine Services Pvt. Ltd. Hyderabad (Telangana), Palakkad (Kerala) Ph: 6238686422.

సాక్షి క్లాసిఫైడ్స్ గుంటూరు ప్యాక్ రూ.475/- మాత్రమే (4 లైన్లు) ప్రతి అదనపు లైను రూ.100/- మాత్రమే ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం

గుంటూరు 97030 13015 97034 67843 92904 02000

గమనిక

పూజారికి ఐదేళ్లు జైలు

గుంటూరు లీగల్: పూజ చేయించుకునేందుకు గుడికి వచ్చిన బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన పూజారికి ఐదేళ్లు జైలు శిక్ష, రూ.వెయ్యి జరిమానా విధిస్తూ పోక్సో కోర్టు న్యాయమూర్తి సోమవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తెలిపిన వివరాల మేరకు.. మంగళగిరి రూరల్ పీస్ పరిధిలోని ఓ గుడిలో కృష్ణమూర్తి అనే వ్యక్తి పూజారిగా బాధ్యత లు నిర్వర్తిస్తున్నాడు. 2019లో పూజ చేయించుకునేందుకు బాలిక గుడికి రాగా హారతి ఇచ్చే సమయంలో ఆమెతో అసభ్యంగా ప్రవర్తించాడు. దీంతో బాలిక ఇంటికి వెళ్లి జరిగిన విషయాన్ని తన తల్లికి చెప్పింది. తల్లి స్థానిక పెద్దలను తీసుకెళ్లి పూజారిని నిలదీసింది. అనంతరం మంగళగిరి రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు విచారణ అనంతరం కోర్టులో చార్జిషీటు దాఖలు చేశారు. నిందితుడు కృష్ణమూర్తిపై నేరం రుజువు కావడంతో పోక్సో కోర్టు న్యాయమూర్తి కె.సీతారామకృష్ణారావు పైవిధంగా తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరుపున ఏపీపీ శ్యామల కేసు వాదించారు.

శతాధిక వృద్ధురాలు మృతి



లింగిశెట్టి వనజాక్షమ్మ(ఫైల్)

కాకుమాను: మండల కేంద్రం కాకుమానుకు చెందిన శతాధిక వృద్ధురాలు లింగిశెట్టి వనజాక్షమ్మ(107) సోమవారం రాత్రి అనారోగ్య కారణంతో మృతి చెందారు. తనకు 105 సంవత్సరాల వయసు వరకు కూడా తన పనులు తానే చేసుకునేదని కుటుంబ సభ్యులు తెలిపారు. వనజాక్షమ్మకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు, ఆరుగురు మనుమళ్లు, మనుమరాండ్లు, పది మంది ముని మనమళ్లు ఉన్నారు.

పరీక్ష ఫెయిల్ అవుతానన్న భయంతో బాలిక బలవన్మరణం

మార్టూరు: పదో తరగతి చదువుతున్న ఓ విద్యార్థిని తాను ముందురోజు రాసిన పరీక్ష ఫెయిల్ అవుతానన్న భయంతో బలవన్మరణానికి పాల్పడింది. ఈ దుర్ఘటన బాపట్ల జిల్లా మార్టూరు మండలంలోని డేగరమూడి గ్రామంలో మంగళవారం జరిగింది. సీఐ ఎస్‌కేటీ ఫిరోజ్, ఉపాధ్యాయులు, స్థానికుల కథనం ప్రకారం.. స్థానిక ఆదర్శ నగర్ కాలనీకి చెందిన ముక్తిపాటి అంకమ్మరావు, పుణ్యవతి దంపతులు కుమార్తె నాగపూజిత (15) ప్రస్తుతం మార్టూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షలు రాస్తోంది. మంగళవారం ఉదయం తల్లిదండ్రులు పనుల మీద బయటకు వెళ్లగా నాగపూజిత ఇంటిలోని సీలింగ్ ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడింది. అమ్మమ్మ, తాతయ్యలు ఇంటిలో ఫ్యాన్‌కు వేలాడుతున్న మనుమరాలిని గమనించి, స్థానికుల సహాయంతో కిందకు దించి 108 ద్వారా మార్టూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. బాలికను పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు. సీఐ ఫిరోజ్ బాధిత కుటుంబాన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికి నాలుగు పరీక్షలు రాసి మరో రెండు పరీక్షలకు సిద్ధమవుతున్న నాగపూజిత తెలివైన, చురుకైన విద్యార్థిని అని, అయితే లెక్కల పరీక్షలో మార్కులు తగ్గుతాయనే అనుమానంతో ఆందోళనకు గురై ఈ దారుణానికి ఒడిగట్టినట్టు తండ్రి అంకమ్మరావు పోలీసుల వద్ద కన్నీరుమున్నీరయ్యాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించనున్నట్లు పోలీసులు తెలిపారు.

108లో ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

గుంటూరు మెడికల్: అరబిందో ఎమర్జెన్సీ మెడికల్ సర్వీసెస్ ద్వారా ఉమ్మడి గుంటూరు జిల్లాలో 108 అంబులెన్సుల్లో ఎమర్జెన్సీ టెక్నీషియన్‌గా పనిచేసేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు 108 జిల్లా మేనేజర్ నాగదీప్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీఎస్సీ లైఫ్ సైన్సెస్, బీఎస్సీ మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ, బీఎస్సీ నర్సింగ్, జీఎన్‌ఎం మేల్ అభ్యర్థులు ఉద్యోగానికి అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి, అర్హత ఉన్న వారు గుంటూరు డీఎంహెచ్‌ఓ కార్యాలయం పై అంతస్తులోని 108 కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

ఏపీ గురుకుల ఉర్దూ బాలుర పాఠశాలలో ప్రవేశాలు

గుంటూరు ఎడ్యుకేషన్: పాత గుంటూరు నందివెలుగు రోడ్డులోని ఆంధ్రప్రదేశ్ గురుకుల ఉర్దూ బాలుర పాఠశాలలో 5వ తరగతిలో ప్రవేశాలు కల్పిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ డీపీవీఎస్సార్ లక్ష్మి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. 2023-24 విద్యాసంవత్సరానికి 5వ తరగతిలో ప్రవేశంతో పాటు 6,7,8 తరగతుల్లో మిగిలిన సీట్లను భర్తీ చేసేందుకు ముస్లిం మైనార్టీ విద్యార్థులు https:aprs.apcfss.inవెబ్‌సైట్‌లో దరఖాస్తు, ప్రాస్పెక్టస్‌ను డౌన్‌లోడ్ చేసుకుని, తిరిగి అదేసైట్‌లో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేయాలని సూచించారు. అదేవిధంగా మైనార్టీ విద్యార్థులకు ప్రవేశ పరీక్ష లేకుండా మే 15 నుంచి జూన్ 30వ తేదీ వరకు నేరుగా ప్రవేశాలు కల్పిస్తామని తెలిపారు. వివరాలకు 99494 35594, 89852 97854 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

భూసర్వే స్టోన్ ప్లాంటేషన్ పరిశీలించిన జేసీ



స్టోన్ ప్లాంటేషన్‌ను పరిశీలిస్తున్న జేసీ శ్యామ్‌ప్రసాదు, ఉద్యోగులు

రొంపిచర్ల: మండలంలోని అన్నవరప్పాడు, అలవాల, ముత్తనపల్లి, ఆరేపల్లి గ్రామాల్లో భూసర్వే పూర్తయిన భూముల్లో స్టోన్ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని జాయింట్ కలెక్టర్ ఏ.శ్యామ్‌ప్రసాద్ మంగళవారం పరిశీలించారు. జగనన్న భూహక్కు, భూరక్ష పథకంలో భాగంగా సర్వే పూర్తయిన భూములకు హద్దు రాళ్లు ఏర్పాటుచేయటంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను సిబ్బందికి వివరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ అంకారావు, మండల సర్వేయరు భాగ్యలక్ష్మి, ఆయా గ్రామాల వీఆర్వోలు, గ్రామ సర్వేయర్లు, రెవెన్యూ సహాయకులు పాల్గొన్నారు.

శ్రీ మహంకాళీ అమ్మవారి దేవస్థానము

కంఠంరాజు కొండూరు గ్రామము, దుగ్గిరాల మండలం, గుంటూరు జిల్లా.

టెండర్ కమ్ బహిరంగ వేలం ప్రకటన

గుంటూరు జిల్లా, దుగ్గిరాల మండలం, కంఠంరాజుకొండూరు గ్రామములో వేంచేసియున్న శ్రీమహంకాళీ అమ్మవారి దేవస్థానము నందు 1.కొబ్బరిచెక్కల సేకరణ హక్కు, 2.గ్యాస్ పొయ్యిల నిర్వహణ హక్కు, 3.వాహనములు పార్కింగ్ రుసుములు వసూలు హక్కు, 4.వంట సామాగ్రి షామియానాలు అద్దెకిచ్చుకొను హక్కు, 5.చీరలు జాకెట్ ముక్కలు సేకరణ హక్కులు వివిధ లైసెన్సు హక్కులను ది.11.07.2023 నుండి 10.07.2024 వరకు అనగా 1 సంవత్సరము నకు మరియు చిన్న తీర్థం, పెద్ద తీర్థం ది.01.05.2023 నుండి 30-04-2024 వరకు ఒక సంవత్సర కాలమునకు లైసెన్సు పొందుటకుగాను ది.27.04.2023 గురువారం ఉదయం గం.10-30 ని.ల నుండి దేవస్థాన కార్యాలయం వద్ద దేవదాయ-ధర్మదాయ శాఖ అధికారుల సమక్షములో దేవస్థానం కార్యనిర్వహణాధికారి గారిచే టెండర్ కమ్ బహిరంగ వేలం జరుపబడును. టెండర్ షెడ్యూల్స్ ది.13-04-2023 నుండి ది.26-04-2023 వరకు సాయంత్రం 5.00 గం. వరకు రూ.500/- లు చెల్లించి టెండరు ఫారమును పొందవచ్చును. పూర్తి చేసిన టెండరు ఫారములు ది.26-04-2023 మధ్యాహ్నం 2.00 గం.లోపు స్వయముగా గానీ పోస్టల్ ద్వారా గానీ మా కార్యాలయమునకు చేరు విధముగా పంపవలెను. ఇతర వివరములకు కార్యాలయము పనిచేయు వేళల యందు సంప్రదించగలరు.

కంఠరాజు కొండూరు గ్రామం తేది.11-04-2023 — శ్రీ అమ్మవారి సేవలో డి.సి.హెచ్. వెంకటరెడ్డి, కార్యనిర్వహణాధికారి

NARASARAROPET MUNICIPALITY, NARASARAOPET
'e' - Procurement - Tender Notice
Tender Notice No.627/2023/E1, Dt.11-04-2023

1	Total No of Works	4 No's. of works Nit.No.78A/2022-23 - 6th call, 148A/2022-23 - 2nd call 5A/2023-24, 6A/2023-24 Short Tender - 1st call	4 No's. of works 1A/2023-24 to 4A/2023-24 - 1st Call.
2	Total Estimate Value of Works	Rs.49,67,000/-	Rs.28,89,000/-
3	Bid document download starting date.	11-04-2023 11:00 PM	11-04-2023 11:00 PM
4	Bid document download end date.	19-04-2023 04:00 PM	26-04-2023 04:00 PM
5	Last Date & Time for receipt of Bids.	19-04-2023 05:00 PM	26-04-2023 05:00 PM
6	(Nit No.78A/2022-23 - (GGMP-2022-23 - GVWV & VSWS Funds), 148A/2022-23 (DMFT Grant), 1A/2023-24 to 6A/2023-24 - (Municipal General Funds)		

Note: Any addendum/corrigendum/bid clarifications/time extension shall be issued on the website only. No separate press notification shall be issued. Further details can be seen @ e-Procurement market place at www.tender.apeprocurement.gov.in

Sd/- Commissioner (FAC), NARASARAOPET MUNICIPALITY, NARASARAOPET.

జిల్లా డైట్ మేనేజ్‌మెంట్ కమిటీ
ప్రభుత్వ ఛాతీ మరియు సాంక్రమిక వ్యాధుల వైద్యశాల, గుంటూరు

డైట్ టెండరు ప్రకటన

100 పడకలు గల ప్రభుత్వ ఛాతీ మరియు సాంక్రమిక వ్యాధుల వైద్యశాల, గుంటూరులో ఇన్ పేషెంట్లకు, డ్యూటీ డాక్టర్లకు ఆహారమును అనుమతించిన తేదీ నుండి రెండు సంవత్సరముల కాలమునకు సరఫరా చేయుటకు.

రోగులకు సాధారణ భోజనం - ఒకరికి - రోజుకి - రూ.80/-లు
రోగులకు ప్రత్యేక భోజనం - ఒకరికి - రోజుకి - రూ.80/-లు
డ్యూటీ డాక్టర్లకు భోజనం - ఒకరికి - రోజుకి - రూ.100/-లు

[illegible] DWAKRA Groups నుండి [illegible] సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి.

టెండరు ఫారములు ది. 12-04-2023 నుండి 18-04-2023 వరకు ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు ప్రభుత్వ ఛాతీ మరియు సాంక్రమిక వ్యాధుల వైద్యశాల, గుంటూరు కార్యాలయములో [illegible]. 'GOVT HOSPITAL FOR CHEST & COMMUNICABLE DISEASES, GUNTUR' పేర రూ. 2,000 + GSTతో [illegible] డి.డి. [illegible] పొందగలరు. పూర్తి చేసిన టెండరు ఫారములు డి.డి. తో [illegible] 18-04-2023 మధ్యాహ్నం 2.00 గంటల వరకు. టెండర్లు 20-04-2023 న సాయంత్రం 3.00 గంటలకు జాయింట్ కలెక్టర్ గారి ఛాంబర్లో [illegible] సమక్షంలో తెరవబడును.

సూపరింటెండెంట్ & కన్వీనర్, ప్రభుత్వ ఛాతీ మరియు సాంక్రమిక వ్యాధుల వైద్యశాల, గుంటూరు. — జాయింట్ కలెక్టర్ మరియు అడిషనల్ జిల్లా మేజిస్ట్రేట్ & చైర్మన్, జిల్లా డైట్ మేనేజ్‌మెంట్ కమిటీ, గుంటూరు.